జీడిపంటకు గిట్టుబాటు ధరపై స్పష్టమైన ప్రకటన చేయాలి

అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు వంకల డిమాండ్

విశాలాంధ్ర-మందస: జీడి పంటకు గిట్టుబాటు ధరపై ప్రభుత్వ స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు వంకల మాధవరావు డిమాండ్ చేశారు. గురువారం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడి. భీమారావు అధ్యక్షతన రట్టిలో జరిగిన జీడి రైతుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.బి.కే ల ద్వారా ప్రభుత్వమే 80 కిలోల జీడి పంటను బస్తాకు 16 వేల రూపాయలు గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని, ప్రభుత్వమే కొనుగోలు చేసి జీడి పరిశ్రమలకు సరఫరా చేయాలని అన్నారు. ఈ సంవత్సరం వర్షాలు తక్కువ కావడంతో ఇప్పటి వరకు జీడి పూత రాలేదని జీడి రైతులు సంక్షోభంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులు, పురుగు మందులు పెట్టుబడులు పెరుగుతున్నా గిట్టుబాటు ధర రావడం లేదని ఆయన అన్నారు.ప్రభుత్వం విదేశీ జీడి పిక్కలను స్వదేశీ పిక్కలు పూర్తయ్యేంత వరకు దిగుమతికి అనుమతించరాదని స్వదేశీ రైతాంగాన్ని దెబ్బతీస్తున్న విదేశీ జీడిపిక్కలను ఒక సీజనల్‌గా వాటిని విడుదలచేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వెంకటరావు, దాలయ్య ,కృష్ణారావు, మోహన్ రావు,భగీరధి, బాలయ్య పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేయండి

రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

విశాలాంధ్ర-మందస : టీడీపీ బలోపేతంకు కార్యకర్తలు కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. గురువారం మండలం రాంపురం పంచాయతీలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ ఈ పంచాయతీలో పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భావన దుర్యోధన, జి కే నాయుడు, లబ్బ రుద్రయ్య, ముడిమించి నవీన్, కోడ తేజేశ్వరరావు, సాలిన మాధవరావు, జుత్తు కుర్మారావు, జుత్తు అమ్మినాయుడు, కోడ లక్ష్మణ, చిత్త కుర్మారావు, గ్రామ యువకులు నాయకులు పాల్గొన్నారు.

ఏపీటీయఫ్ డైరీ కాలండర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-మందస : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 2024 సంవత్సరం డైరీ మరియు కాలండర్ ను గురువారం హరిపురం ఉన్నత పాఠశాలలో మందస మండల విద్యాశాఖ అధికారి మర్రిపాటి. లక్ష్మణరావు, ప్రధానోపాధ్యాయులు గవర. ఉమారాజ్ లు ఆవిష్కరించారు. అలాగే మండలం సిరిపురం ఉన్నత పాఠశాలలో యస్.తారకేశ్వరరావు, మందసలో జె.రవికుమార్, జీ.ఆర్.పురంలో యస్.యర్రంనాయుడు, కొత్తపల్లిలో గణేశ్వరరావు, సొండిపూడిలో బి.సాల్మన్ రాజు, అంబుగాంలో సీతమ్మలు ఏపీటీయఫ్ డైరీ, కాలండర్లు ఆవిష్కరించారు. కొత్త సంవత్సరంలో ఉపాధ్యాయ మిత్రులు కొత్త, కొత్త ఆలోచనలతో విద్యార్థులను మరింత ఉన్నత స్థితికి తీసుకుపోవాలని,అదేవిధంగా ప్రభుత్వం కూడా ఈ కొత్త సంవత్సరం లో ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యలు త్వరితగతంగా పరిష్కరించాలని ఏ పి టీ యఫ్ నాయకులు కోరారు. ఏపీటియఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ.భీమారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో సీనియర్ ఏపీటీయఫ్ నాయకులు వి.వి.వరప్రసాద్,కర్రి. పాపారావు, యస్.కరుణాకర్, జి.రాజేష్, బి.తిరుపతిరావు, సింహాచల పతి,సుశాంత్ కుమార్ రౌలో, పిటిజి గైర్వాణి,డి. వైకుంఠరావు, మరియు మందస మండల కార్యవర్గ సభ్యులు బి.మురళిమోహన్, కె. చిరంజీవి, డి.కృష్ణారావు, యస్.ప్రకాశరావు, యం.లక్ష్మణరావు, యస్.ప్రభాకరరావు, డి.మోహనరావు, యస్.ఢిల్లీ, తనుజా, తాతారావు, మహేష్, ఈశ్వరరావు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం ఏపీటీఎఫ్ 1938 క్యాలెండర్ 2024 ను మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సనపల రామకృష్ణతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు శమళ్ళ రాజబాబు, కె.రంగారావు, ఎం.చిరంజీవి, ప్రధాన ఉపాధ్యాయులు త్రిలోచన బిశాయి, డిల్లిశ్వర్ బిసాయి, జగన్ దొలై,సతీ ష్,మురళి, లక్ష్మీబాయి, తేజ,ధనలక్ష్మి తదిరులు పాల్గొన్నారు.

తప్పుడు సరిహద్దుల నివేదిక ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

- మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్, వీఆర్వోలపై చర్యలకు డిమాండ్
- బాధితులకు అండగా డి.హెచ్.పి.ఎస్.ప్రజా సంఘాలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : తప్పుడు సర్వే హద్దుల నివేదికలు ఇచ్చి దళితులపై దాడులకు కారకులైన మండల సర్వేయర్, చిట్టివలస గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని, సమగ్రమైన సర్వే చేసి కొండ ఫోరంబోకు ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని దళిత హక్కుల పోరాట సమితి, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కోటబొమ్మాళి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు డి.హెచ్.పి.ఎస్. ఆధ్వర్యంలో తులసిపేట దళితులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖరావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పాల పోలారావు మాట్లాడుతూ చిట్టివలస రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబరు 198లో వందాన రాజేశ్వరమ్మ రిజిస్ట్రేషన్ దస్తావేజు నెంబరు 431/1986 ద్వారా 0.42 1/2 సెంట్లు భూమి కొనుగోలు చేసి సాగు చేస్తున్నారని, అటువంటిది 0.89 సెంట్లు భూమికి ఎలా సర్వే హద్దులు నిర్ణయిస్తారని ప్రశ్నించారు. ఎదురుగా ఉన్న కొండ ఫోరంబోకు సర్వే నెం.196లో 0.37 1/2 సెంట్లు భూమి ఆక్రమణదారులకు ధారాదత్తం చేయుటకు క్రింది సాయి సిబ్బంది తప్పుడు నివేదికకు అందిస్తే ఎటువంటి డాక్యుమెంట్స్ పరిశీలించకుండా హద్దులు నిర్ణయిస్తూ ఎండార్స్ మెంట్ ఎలా మండల తహశీల్దార్ కార్యాలయ అధికారులు జారీ చేశారని అన్నారు. తనకు సంబంధం లేని కొండ ఫోరంబోకు ప్రభుత్వ భూమిలో ఉన్న దళితుల పందులు షెడ్లు తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తులసిపేట దళితులకు జరిగిన అన్యాయంపై డిసెంబరు 4వ తేదీన టెక్కలి సబ్‌కలక్టర్‌కు పిర్యాదు చేసి ఇరవై రోజులు గడిచినా రెవెన్యూ అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు. ఈ విషయంలో అధికారులు స్పందించి సమగ్రమైన దర్యాప్తు చేసి, తప్పుడు నివేదికలు ఇచ్చిన మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ కొండ ఫోరంబోకు స్థలాన్ని కాపాడాలని, అక్రమంగా తొలగించిన పందుల షెడ్లు నిర్మించి దళితులకు అప్పగించాలని, మండల తహశీల్దార్ కార్యాలయం అధికారులు జారీ చేసిన యఫ్.ఆర్. నెం.11/2023 తేది.01.11.2023ను తక్షణమే రద్దు చేయాలని, లేకుంటే జనవరి 22తేది నుండి న్యాయం జరిగే వరకూ మండల తహశీల్దార్ కార్యాలయం రిలే నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. మూలపేట పోర్టు పరిశీలనకు ప్రజా ప్రతినిధులతో అధికారులు వెళ్లినందున కార్యాలయంలో ఉన్న సిబ్బందికి పిర్యాదు అందించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు చిట్టి సింహాచలం, పంచాల శ్రీను, బమ్మిడి వేణుగోపాలు, దళిత సంఘాల ప్రతినిధి జీ.చిరంజీవులు, తులసిపేట దళితులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- వాల్తేర్ డీఆర్‌ఎంకు ఎంపీ రామ్మోహన్ నాయుడు డిమాండ్
- ప్రత్యేక రైలులో ఆముదాలవలస, హరిశ్చంద్ర పురం స్టేషన్ల పరిశీలన
- సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు నడపాలని వినతి

విశాలాంధ్ర-ఆముదాలవలస : శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రైల్వే స్టేషన్లలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు డిమాండ్ చేశారు. తద్వారా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. తూర్పుకోస్తా రైల్వే పరిధిలోని రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా వాల్తేర్ డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్‌తో కలిసి గురువారం ప్రత్యేక రైలులో పర్యటించారు. ఆముదాలవలస-హరిశ్చంద్రపురం మధ్య జరుగుతున్న పనులను పరిశీ లించారు. ఆముదాలవలసలో అమృత్ భారత్ పథకంలో భాగంగా అభివృద్ధి, గూడ్స్ యార్డ్ ఆధునీకరణ పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడారు. ఏ సమస్య లేకుండా చూసుకుంటామని భరోసా ఇచ్చారు.

త్వరలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి... విశాఖ-బరంపురం మధ్య హైవేకు ఆనుకొని ఉన్న ఏకైక రైల్వే స్టేషన్ హరిశ్చంద్రపురం అని ఎంపీ రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. దీనికి ఈ రైల్వే స్టేషన్ ను ఆధునీకరించాలని కోరారు. సమీపంలో దాదాపు 50 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా అందుబాటులో ఉందన్నారు. స్పందించిన డీఆర్ఎం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.కోటి 50 లక్షల నిధులు మంజూర య్యాయని వెల్ల డించారు. త్వరలోనే దీనికి శంకుస్థాపన కూడా చేయను న్నట్లు ప్రకటించారు. అనంతరం ఎంపీ మాట్లా డుతూ ఏటా సంక్రాంతి పండుగ సమయంలో ఉత్తరాంధ్రకు చెందిన ప్రయాణికులు ఎదు ర్కొంటున్న సమస్యలను డీఆర్ఎం దృష్టికి తీసుకు వెళ్లారు. డిమాండ్ కు సరిపడా రైళ్లు లేకపోవడంతో లక్షలాది మంది వలస కార్మి కులు, ఉద్యోగులు తమ స్వస్థలానికి చేరుకొ నేందుకు ఇబ్బందులు పెదుతున్నట్లు తెలి పారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సికింద్రాబాద్ నుంచి పలాస వరకు ప్రత్యేక రైళ్లు కేటా యించాలని డిమాండ్ చేశారు. దీనిపై సాను కూలంగా స్పందించిన సౌరభ్ ప్రసాద్ ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు అలాగే ఆముదాలవలస గేటు ఇందిరాగాంధీ విగ్ర హం వద్ద ఆరడుగుల వెడల్పు ఫుట్ పాత్ బ్రిడ్జ్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేయను న్నామని వివరించారు. ఈయనతో పాటు ఏడి డిఆర్ఎం ఎస్ ఎస్ కే గుప్త, రైల్వే అధికారులు, టిడిపి నాయకులు గోవింద రావు, రెడ్డి రాంబాబు, నాగరాజు, ఇంజరాపు విశ్వనాథ్, తంగి గురయ్యా, షేక్ మాలిక్, నాగళ్ళ మురళి తదితరులు ఉన్నారు.

సీఎం జగన్‌కు అంగన్‌వాడీల లేఖలు

విశాలాంధ్ర-కొత్తూరు : తమ సమస్యలు పరిష్కారం కోసం గత 17 రోజులుగా కొనసాగుతున్న నిరవధిక సమ్మెలో బాగంగా గురువారం కొత్తూరు దీక్ష శిబిరంలో నిరసనలు వ్యక్తంచేస్తూ అంగన్‌వాడి కార్యకర్తలు, హెల్పెర్లు సీఎం జగన్ మోహెన్‌రెడ్డికి తమ సమస్యలు. పరిష్కరించాలని లేఖలు రాశారు. ఈసందర్భంగా సమ్మెకు మద్దతు తెలిపిన సిఐటీయు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ ఆధ్వర్యం రాసిన లేఖలను దీక్షా శిబిరంలో ప్రదర్శించారు వీటిని పోస్టల్ ద్వారా సీఎం జగన్ మోహన్‌రెడ్డికి పంపనున్నట్లు సిర్ల మీడియాకు తెలిపారు..

నరసన్నపేట: ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఇచ్చిన పిలుపు మేరకు జరుగుతున్న నిరవధిక సమ్మె నేటికి 17రోజులు పూర్తి చేసుకుంది. దీనిలో భాగంగా గురువారం అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ఐసిడియస్ కార్యాలయం నుండి పోస్ట్ కార్డులు ప్రదర్శిస్తూ, స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పోస్ట్ కార్డులపై వ్రాసిన డిమాండ్లను సీఎం

వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పరిష్కరించాలని, పోస్ట్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకూ పోరాడతామని, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు, ఎమ్.జయలక్ష్మి, నరసన్నపేట ఐసిడియస్ ప్రోజెక్ట్ అధ్యక్షురాలు, డి.సరోజిని, కార్యదర్శి, పట్ట భాగ్యలక్ష్మి, కమిటీ సభ్యులు, పి.రోహిణి, డి.సులోచన, అమరావతి, రాజులు, పార్వతి, రామలక్ష్మి, వంగ రోహిణి తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా కంకర రోడ్డు పనులు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలం గరుడభద్ర పంచాయతీ మర్రిపాడు నుంచి వెంకన్న గోర్జి వరకు ఉపాధి హామీ పథకం ద్వారా కంకర గోర్జి నిర్మాణ పనులకు సర్పంచ్ గూడ గిరిజఈశ్వరరావు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సహాయ సహకారాలతో పంచాయతీ చాలా వరకు అభివృద్ధి చేశామన్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్‌సర్పంచ్ పార్వతమ్మ, చంద్రభూషణ, వి.పాపారావు, ఎస్.సిరమయ్య, కె.వాసుదేవ్‌లు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చలేని ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ : ఎమ్మెల్యే అశోక్

విశాలాంధ్ర-సోంపేట : వైఎస్ జగన్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేని పరిస్థితిలో ఉన్నారని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. సోంపేటలో నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీల శిబిరానికి ఎమ్మెల్యే అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రకు వచ్చిన జగన్ ప్రజలకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. అంగన్వాడీలకు కూడా అరచేతిలో స్వర్గం చూపించారని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న అన్ని వర్గాలకు పనిభారం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనవసరమైన మొబైల్ యాప్‌లను సృష్టించి అంగన్వాడీలు, ఆరోగ్య కార్యకర్తలు ఇలా ప్రతి ఒక్కరి చేత నిరంతరం సమాచారం సేకరించడంపై తీవ్ర ఒత్తిడికి గురౌతున్నారని అన్నారు. కనీసం కుటుంబాలను కూడా సక్రమంగా చూసుకోలేక ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు నిర్వహించేందుకు రేయింబవళ్లు కష్టపడాల్సి వస్తుందని ఇటువంటి తరుణంలో వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేందుకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడీలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు చిత్రాడ శ్రీనివాస్, బీన ఈశ్వరరావు, మద్దు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

యుటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండల విద్యాశాఖ కార్యాలయంలో యుటిఎఫ్ 2024 క్యాలెండరు టెక్కలి ఉపవిద్యాశాఖ అధికారిని పగడాలమ్మ, కోటబొమ్మాళి మండల విద్యాశాఖ అధికారులు అప్పలరాజు, ఎల్వీ ప్రతాప్‌లు గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసుదేవరావు, నారాయణరావు మరియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సింహాచలం, ఆనందరావు, ప్రతినిధులు గోవిందరావు, మన్మధ, కమలాబాయ్, రామమ్మ, ఉపేంద్ర ,స్వర్ణలత తదితరులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-రణస్థలం : మండలం, సీతంవలస గ్రామ పరిధి లోని జీడితోటలో, గిరిజా దామోదరరావు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. లావేరు మండలం, పిడుగుపాలెం గ్రామనికి చెందిన గిరిజా దామోదరరావు మండలంలో కొన్ని సంవత్సరాలుగా పలు పత్రికల్లో రిపోర్ట్ గా పనిచేస్తున్నాడు. కొన్నాళ్లుగా ఆరోగ్య పరిస్థితి నిలకడగా లేకపోవడంతో మానసిక ఒత్తిడి గురయ్యాడు. బుధవారం ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లి పోయి గ్రామ పరిధిలోని జీడితోటలో గురువారం శవమై కనిపించడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

2025 నాటికి మూలపేట పోర్టు పూర్తి

ప్రపంచ పటంలో మూలపేటకు సముచితస్థానం
ఉత్తరాంధ్ర వైకాపా పరిశీలకులు వైవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి... శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేటలో నిర్మాణం అవుతున్న మూలపేట గ్రీన్ ఫీల్డ్ కోర్టు 2025 డిసెంబర్ నాటికి పూర్తి కానున్నట్లు ఉత్తరాంధ్ర వైకాపా పార్టీ పరిశీలకులు వైవి సుబ్బారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మంత్రులు అమర్నాథ్ రెడ్డి, సీదిరి, అప్పలరాజుతోపాటు మూలపేట పోర్టు నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీర ప్రాంతంలో 978 కిలోమీటర్లు సహజ వనరులు ఉన్నప్పటికీ, శ్రీకాకుళం తీర ప్రాంతంలో 197 కిలోమీటర్లు సముద్ర తీర ప్రాంతంలో సహజ వనరులు వినియోగించి జిల్లా అభివృద్ధికి దోహదపడే గ్రీన్ ఫీల్డ్ కోర్టు నిర్మాణం వల్ల, ఉపాధితో పాటు జిల్లా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల తోపాటు ఇతర ప్రాంతాలకు దిగుమతులు ఎగుమతులు చేసేందుకు మూలపేట పోర్టు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. అలాగే నూతనంగా నిర్మాణం అవుతున్న బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్, రామయ్య పట్నం పోర్ట్, కాకినాడలో అదనంగా నిర్మిస్తున్న పోర్టులు శరవేకంగా నిర్మాణం అవుతున్నాయని, అలాగే భోగాపురంలో నిర్మాణం అవుతున్న ఎయిర్పోర్ట్ సైతం శరవేగంగా నిర్మాణం అవుతుందని ఆయన అన్నారు. మూలపేట పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నందున ఏడాది కాలంలో షిప్ లు వచ్చే అవకాశం ఉందని, ఇప్పటికే సముద్రం లోపలికి 110 మీటర్ల దక్షిణగూడ నిర్మాణం పూర్తికాగా, మరో 1200 మీటర్ల లోపలికి త్వరలో నిర్మాణం అవుతుందని అలాగే బెర్తల సైతం నిర్మాణం జరిపేందుకు కాంక్రీట్ పనులు ప్రారంభం అవుతున్నాయని అన్నారు. త్వరలో డ్రెడ్జింగ్ పనులు ప్రారంభించే అవకాశం ఉందని అన్నారు. అలాగే మంత్రులు అమర్నాథ్ రెడ్డి శ్రీధర్ అప్పలరాజు మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇటువంటి పోర్టు ఎక్కడైనా నిర్మించారా అనే ప్రశ్నకి నారా లోకేష్ సమాధానం చెప్పాలని, ఈరోజు నిర్మాణం జరుగుతున్న మూలపేట పోర్టు దృశ్యాలు చూసి సిగ్గుపడాల్సిన లోకేష్ మూలపేట పోర్టు నిర్మాణం ఎట్టి పరిస్థితుల్లో జరగదని చేస్తున్న ప్రచారం ఎంతవరకు సమంజసం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ జడ్పీ చైర్మన్ పిరియా విజయ సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, టెక్కలి

నియోజకవర్గం వైకాపా ఇన్చార్జ్ దువ్వాడ వాణి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేడాడ తిలక్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, సంతబొమ్మాళి మండలం జడ్పీటిసి పాల వసంపరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లు కిల్లి జగన్ నాయకులు (గోవిందరావు), కోల గురువులు ,సంతబొమ్మాళి మండలం ఎంపీపీ ప్రతినిధి అప్పారావు, మండల వైకాపా పార్టీ అధ్యక్షులు జీరు బాబురావు, ఎ ఎం సి చైర్మన్ పుణ్యవతి రామిరెడ్డి, సర్పంచులు పరపటి సునీత శ్రీనివాసరావు రెడ్డి, బుడ్డా మోహన్ రెడ్డి, పిలక రవికుమార్ రెడ్డి, దుక్క భూషణ్ రెడ్డి, ఎన్ని మణ్మధరావు, యర్నాగుల రాజు, గొరుసు సవరయ్య, మండల వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావు, తహసీల్దార్ చలమయ్య అధికారులు, నాయుకులు , పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.

సౌత్ వెస్ట్ అంతరవర్సిటీ పోటీల్లో సత్తా

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : చండీఘర్ (పంజాబ్) లో ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు జరిగిన అంతర్వర్సిటీ పురుషుల బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2023 - 24 పోటీల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ తరపున పాల్గొన్న పెద్ద అప్పలరాజు 54, 57 కిలోల విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించాడు. ఈ విద్యార్థి వచ్చే నెల నాలుగు నుంచి తొమ్మిదవ తేదీ వరకు పంజాబ్ లోని (చండీగర్) వర్సిటీలో జరిగే ఆల్ ఇండియా అంతర్వర్సిటీ పోటీల్లో పాల్గొనే అవకాశం లభించింది. శ్రీ వెంకటేశ్వర ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ఎచ్చెర్లలో (బీపీఈడి) ద్వితీయ సంవత్సరం చదువుతున్న పెద్ద అప్పలరాజు ఆల్ ఇండియా పోటీలకు ఎంపిక కావడం వల్ల పలువురు అభినందించారు. ఇదే విద్యార్థి రెండేళ్ల క్రితం డిగ్రీ చదువుతున్న సమయంలో ఆల్ ఇండియా అంతర్వర్సిటీ బాక్సింగ్ పోటీల్లో జాతీయస్థాయిలో ఖేల్ ఇండియా క్రీడా పోటీల్లో బ్రాంజ్ మేడల్ సాధించారు.

అల్ ఇండియా సౌత్ వెస్ట్ యూనివర్సిటీ బాక్సింగ్ పోటీలకు గేయామృత

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి అల్ ఇండియా సౌత్ వెస్ట్ యూనివర్సిటీ బాక్సింగ్ పోటీలకు జెఎన్ టియు(జి) యూనివర్సిటీ తరుపున బొడ్డ. గేయామృత మహిళలల 66 కేజీల విభాగంలో ఈమె పోటీపడుతుందని శిక్షకులు నర్సిపురం శేఖర్ తెలిపారు. చండిగర్ యూనివర్సిటీ లో ఈ నెల 29,30, 31 తేదీల్లో జరుగునున్న ఈ పోటీలల్లో గేయామృత ఖచ్చితంగా పతకం సాధించి రాష్ట్రం పేరు నిలబెడుతుందని డిఎస్ డిటి డాక్టర్.కె. శ్రీధర్ ఐతమ్ కాలేజీ డైరెక్టర్ వి.నాగేశ్వరావు తెలిపారు, ఈ పోటిల్లో గెలుపు కోసం ఇటు టెక్కలి క్రీడా వికాస కేంద్రం క్రీడాకారులు, అటు ఐతమ్ కాలేజీ విద్యార్థులు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

పోర్టు పనుల్లో స్థానికులకు ఉపాధి లేదు

వై వి సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేసిన వైకాపా నాయకులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మూలపేట పోర్టుకు సంబంధించి నిర్మాణం పనుల్లో స్థానికులకు ఎటువంటి ఉపాధి లేదని, మాకు అన్యాయం జరిగిందని మూలపేట సర్పంచి జీరు బాబురావు, మార్కెట్ కమిటీ ప్రతినిధి సుగ్గు రామిరెడ్డి గురువారం గురువారం సాయంత్రం మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు పనులు పరిశీలనకు వచ్చిన, ఉత్తరాంధ్ర వైకాపా పార్టీ పరిశీలకులు వైవి సుబ్బారెడ్డి క ఫిర్యాదు చేశారు. స్థానికంగా మేము ఉంటూ మాభూములు పోర్టు నిర్మాణానికి ఇచ్చి త్యాగం చేసిన మా కుటుంబాలకు, మా గ్రామాలకు ఉపాధి లేకుండా బయట వ్యక్తులు పనులు జరిపిస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన వైవి సుబ్బారెడ్డి పరిశీలిస్తామని సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిస్థితులు సమీక్షించి న్యాయం జరిగేటట్లు చేస్తామని అన్నారు. ఈ విషయమై పదే పదే మాకు కన్యాయం జరిగిందంటూ, స్థానికంగా మాకు ఎటువంటి కాంట్రాక్ట్ పనులు ఇవ్వలేదంటూ వారు సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేస్తున్నడంతో, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేడాడ తిలక్‌లు బాబురావు, రామిరెడ్డిలకు నచ్చ చెప్పారు. విశాఖపట్నం వెళ్లి పరిశీలకులు సుబ్బారెడ్డి గారికి మీకు జరిగిన అన్యాయాన్ని వివరిద్దామని సర్ది చెప్పడంతో సమస్య సద్దుమణిగింది.

రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

విశాలాంధ్ర-జలుమూరు: మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చల్లవానిపేటకు చెందిన ధర్మారావు, కనకమ్మ అనే ఇద్దరు మృతిచెందారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వీరు ప్రయాణిస్తున్న బైకును నామానపేట వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-రణస్థలం : మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొత్తకోట్ల సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో 139వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 28.12.1885న ఆవిర్భవించిందని, భారత దేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడి, ప్రాణాలర్పించి స్వాతంత్ర్యం తీసుకొచ్చిందని, పరాయి పాలనను పారద్రోలి ఈదేశ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కల్పించిందని కొనియాడారు. స్వాతంత్రానంతరం 54 సంవత్సరాల 156 రోజులు సుమారు పరిపాలించి. భారతదేశానికి సుభిక్షమైన పరిపాలన అందించిన ప్రభుత్వంగా ప్రశంసలు అందుకుంది. దేశంలో విద్య, వైద్య, సాంకేతిక రంగాల్లో మార్పు తీసుకొచ్చి భారత దేశాన్ని ప్రపంచ దేశాల సరసన ఉన్నతమైన స్థానంలో నిలబెట్టింది. దేశంలో అన్ని రాజకయపార్టీలు కన్న మెరుగైన పరిపాలన అందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కె.లక్ష్మీ, కె.జోగినాయుడు, ఎ.జగదీష్‌నాయుడు, ఎం.గణేష్, వై.సూర్యనారాయణ, ఎం.రమణ, తదితరులు

సజ్జెలను కలిసిన లోతుగెడ్డ

పాతపట్నం నియోజకవర్గ పార్టీ పరిస్థితిపై వివరణ

విశాలాంధ్ర-కొత్తూరు : వైసీపీ టికెట్ ఆశావహుల్లో ఒకరైన లోతుగెడ్డ గత ఏదాది పైగా. ఎమ్మెల్యే రెడ్డి శాంతిని వ్యతిరేకిస్తు రాబోయే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పాతపట్నం నుండి పోటీ చేయాలని గట్టి ప్రయత్నాలు సాగిస్తున్నారు. నియోజకవర్గంలో తరుచూ పర్యటనలు చేస్తున్నారు పార్టీ ముఖ్యులను అప్పుడప్పుడు కలిసి తన అభిప్రాయాన్ని చెప్తున్నారు. పార్టీ అధినేత సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలు తూచా తప్పకుండా పార్టీ కార్యక్రమాలను ప్రజలు వద్దకు తీసుకెళ్తున్నారు. ఇప్పుడు ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను అధినేత చేపట్టారు. ఈ నేపథ్యంలో వైసీపీ లో కీలకమైన. ప్రభుత్వ సలహాదారు సజ్జలను లోతుగెడ్డ కలవడం జరిగింది

గ్రామ పంచాయతీ కార్యాలయం, నరసన్నపేట

రేఖా.నెం.296/2023-బి తే:27-12-2023ది

టెండర్ నోటీసు

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం, నరసన్నపేట గ్రామ పంచాయతి నందుదిగువ నుదహరించిన షెడ్యులు-1 నందు చూపబడిన టెండర్లు తే. 05-01-2024దిన ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం గం. 1.00 వరకు సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.3.00లకు హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండర్లలో పాల్గొనదలచినవారు టెండరు వివరమునకు ఎదురుగా చూపిన ఏక మొత్తమునకు గల టెండరు దరావత్తు చెల్లించి, టెండరు షరతులకు లోబడి టెండర్లలో పాల్గొనవలెను.

షెడ్యులు-1

వ.నెం.	లీజు వివరములు	లీజు కాలము	సామాగ్రి సప్లయి చేయు దినములు	ధరావత్తు
1)	LED Street Lights - 24 watts, 50 watts	2023-2024 సం॥	20 దినములు	రూ. 500/-
2)	24 Watts LED lights Repairs	2023-2024 సం॥	20 దినములు	రూ. 500/-
3)	Sodium / Mercury wiper 250 Watts Street Lights Repairs	2023-2024 సం॥	20 దినములు	రూ. 500/-

టెండరును గ్రామ పంచాయతీ ఎట్టి కారణము చూపి గాని చూపకుండా గాని వాయిదా వేయుట గాని, రద్దుపరుచుట గాని, ఆమోదించుట గాని, లేదా నిరాకరించుట గాని, పూర్తి అధికారం యీ గ్రామ పంచాయతీకి, అందులకు సంబంధించిన అధికారులదై యుండును. పూర్తి షరతులు, ఇతర వివరములు కార్యాలయ పనివేళలయందు అడిగి తెలుసుకోవలెను.

సం.//-సవర చిన్నారావు
కార్యనిర్వహణాధికారి (పంచాయతీ కార్యదర్శి)
గ్రామ పంచాయతీ, నరసన్నపేట

హరిశ్చంద్రపురం రైల్వే నిలయంను అభివృద్ధి చేయండి : ఎంపీ రామ్మోహన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం హరిశ్చంద్రపరం రైల్ నిలయంను అభివృద్ధి చేయాలని వాల్తేరు రైల్వే డిఆర్ఎం సౌరౌవు ప్రసాద్‌కు శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్నాయుడు కోరారు. గురువారం హరిశ్చంద్రపురం రైల్ నిలయంను ప్రత్యేక రైలులో వచ్చి డీఆర్ఎం పరిశీలించారు. ఈ నేపద్యంలో డీఆర్ఎంతో పాటు వచ్చిన అధికారులకు రామ్మోహన్‌నాయుడు ఈ ప్రాంత పరిస్థితులను, రవాణ అవసరాలను వివరించారు. విశాఖపట్నం నుంచి బరంపురం వరకు జాతీయ రహదారికి అనుకొని ఉన్న ఏకైక రైలు నిలయం ఇదేనని, చుట్టుపక్కల సుమారు 100 గ్రామాల ప్రజలు ఇక్కడ నుంచి ప్రయాణిస్తున్నారని, అటువంటి ఈ నిలయంలో అంతంత మాత్రమే సౌకర్యాలు ఉన్నాయని వివరించారు. దీనికి డీఆర్ఎం స్పందిస్తూ నా పరిధిలో ఉన్న సమస్యలన్నింటినీ తొలితగతిన ప్రయత్నిస్తానని, రూ. 1.50కోట్లుతో పుట్‌వే (నడకవంతెన) ఇప్పటికే మంజూరు చేయటం జరిగిందని, దానిని సంక్రాతి ముందే భూమి పూజ చేసి పనులు ప్రారంబిస్తామని హామీ ఇచ్చామన్నారు. అలాగే మీరు కోరిన రైలు నిలయానికి గల ఎప్రోచ్ రోడ్లు, త్రాగునీటి సదుపాయం, విద్యుత్

సౌకర్యాలు, 2వ నెంబరు ప్లాంట్ ఫారంపై అధనం బుకింగ్ కౌంటర్ వంటి మౌళిక సదుపాయాలను ప్రధానమంత్రి గతిశక్తి పథకం కింద ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. అలాగే గుణుపూర్ పాసింజర్ రైలు, విశాఖ ఎక్స్‌ప్రెస్ హాల్ట్ విషయమై నా పరిధిలో లేదని అందుకు నావంతు కృషిగా రైల్వే

బోర్డుకు సిఫారు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఈ రైలు నిలయం పరిదిలో గల 50 ఎకరాల రైల్వే ఆస్తిలో వ్యాపార సముదాయాన్ని నిర్మించి మరింత అభివృద్ధికి తొడ్పతమని డీఆర్ఎం స్థానికుల హర్షధ్వానాల మధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ డివిజన్ అసిస్టెంట్ డీఆర్ఎం ఎస్.కె. గుప్త, డీసీఎం అవినాష్ శర్మ, తూర్పు రైల్వే సీనియర్ డీపీఎం రమణ, డీఎస్పీ దేపాత్తు శర్మలతో పాటు స్థానిక మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, స్తానిక దేశం మండల పార్టీ అద్యక్షులు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, తర్ర రామక్రిష్ణ, టిడిపి వ మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ, దేశం నేతలు వెలమల కామేశ్వరరావు, సాసుమంతు ఆనందరావు, కర్రి అప్పారావు, నంబాళ్ళ శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ నిధులను గ్రామాల అభివృద్ధికి మళ్లించాలి

ఏఎంసీ కమిటీ ఏకగ్రీవ తీర్మాణం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులను గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం మళ్ళించే విధంగా ప్రత్యేక జీవోను ఇవ్వాలని స్థానిక ఏఎంసీ కమిటీ అధ్యక్షురాలు సుగ్గు పుణ్యావతి నేతృత్వంలో కమిటి ఏకగ్రీవంగా తీర్మానించింది. గురువారం ఏఎంసీ కార్యదర్శి వివిఎస్‌వీఆర్ ప్రసాద్ రావు అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ ఏఎంసీకి రవాణ, వ్యవసాయ ఉత్పత్తిల పై అక్రమ రవాణాల పై వేసిన జరిమానాలు, రైస్ మిల్లుల చెస్‌ల ద్వారా వసూళ్ల చేసిన నిల్వ రూ. 9.50 కోట్లు ఉందని అయితే ఇది కేవలం ఇందులో పనిచేస్తున్న ఉద్యోగులు జీతాలు ఈ ప్రాంగణంలో నిర్మించే

భవనాలకు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉందని ఏ ఇతరాత్ర అవసరాలకు, అభివృద్ధి పనులు ఇచ్చేందుకు ఎటువంటి అధికారులు లేవని అవసరమైతే అటువంటి జీవోలు ప్రభుత్వం నుంచి తీసుకురావాలని కార్యదర్శి వివరించారు. ఈ మేరకు కమిటి స్పందిస్తూ అయితే కమిటీలు ఎందుకని, ఏమి చేశామని ప్రజలకు సమాదానం చెప్పుకోవాలని చర్చించుకొని ఈ నిధులు గ్రామాల్లో లింకురోడ్లు, లింకు రోడ్ల మరమత్తులు, కాలువ పూడికల తీతలు, మదుముల మరమ్మత్తులకు ఉపయోగ పడేలా జీవోలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఈ తీర్మాణాన్ని జనవరి మొదటి వారంలో తాడేపల్లిలో సీఎం జగన్మోహన్‌రెడ్డికి అందజేస్తామని చైర్మన్ పుణ్యావతి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సుగ్గు రామి రెడ్డి, ఉపాధ్యాక్షుడు బొడ్డు వెంకటరమణమూర్తి, బాస్కరరెడ్డి, మెట్ట శాంతరావు, కె. క్రిష్ణారావు తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

విశాలాంధ్ర-పలాస : ఖరీఫ్ కాలంలో రైతులు పండించిన వరి ధాన్యం ను అమ్మకాలు చేసేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద కానీ రైస్ మిల్లులు వద్ద కానీ వచ్చిన సమయంలో వారికి ఎటువంటి నష్టం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు పలాస పి.ఏ.సి.యస్. ఛైర్మన్ పైల వెంకటరావు (చిట్టి), పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయికృష్ణ లు ఆదేశించారు. గురువారం మండలం అల్లుకొల, లొద్దభద్ర రైతు భరోసా కేంద్రాలను సందర్శించి రైతులు ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు. కొనుగోలు సమయంలో ధాన్యం తేమ శాతం పై ఆరా తీశారు. రైతు భరోసా కేంద్రాలలో 13 నుంచి 16 వరకు తేమ శాతం వస్తుండగా, రైస్ మిల్లర్స్ దగ్గర 17 నుంచి 20 వరకు తేమ శాతం వస్తుందని అక్కడ రైతులు తెలిపారని పేర్కొన్నారు. ఈ తేడా ఎందుకు వస్తుందో దీనిపై అధికారుల తక్షణమే దృష్టి సారించి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ధర్మకాట (వెయింగ్ బ్రిడ్జి) దగ్గర తూకంలో జరుగుతున్న సమస్యలను కూడా రైతులు వారి దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు ఇబ్బందులు లేకుండా పరిష్క రించేందుకు చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.

కొనుగోలు కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్, వీఆర్‌ఏలకు తగు సూచనలు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. వీరితోపాటు పి.ఏ .సి, యస్ సి.ఈ.ఓ శ్రీనివాసు, సిబ్బంది విజయ్‌కుమార్, వీఆర్‌ఏలు మారుతి శ్రీనివాస్, ఎస్ ఇందు పాల్గొన్నారు.

భారతదేశాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీయే...

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు

విశాలాంధ్ర-అరసవల్లి: భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ మాత్రమే అభివృద్ధి చేసిందని, స్వాతంత్రం సంపాదించి దేశంలో అభివృద్ధి ,సంక్షేమం ,రక్షణ కోసం కృషి చేసిన ఏకైక పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ అని శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వర రావు అన్నారు. జాతీయ కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక జిల్లా పార్టీ కార్యాలయం ఇందిరా విజ్ఞాన్ భవన్ ఆవరణలో పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ పార్టీ చేసిన స్వాతంత్ర పోరాటం నేడు మళ్లీ చేయాల్సిన పరిస్థితిని గత పది సంవత్సరాల కాలంలో కేంద్ర రాష్ట్ర పాలకులు సృష్టించారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల మత

విద్వేషాల విధానాలతో ముందుకు సాగుతుండగా రాష్ట్రంలో పాలకపక్షం ,ప్రతిపక్షాలు కలసి కేంద్ర ప్రభుత్వానికి వంతపాడే విచిత్ర పరిస్థితి ఏర్పడిందన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారతదేశంలో నేడు కాంగ్రెస్ పార్టీ పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ త్వరలో చేపట్టనున్న రెండో విడత భారత్ జూడోతో వచ్చే లోక్ సభ ,శాసన సభ ఎన్నికలకు దేశవ్యాప్తంగా తమ పార్టీ సిద్ధమవుతుందని ఆయన పేర్కొన్నారు. పిసిసి ఉపాధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి, పీసీసీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు, పైడి నాగభూషణరావు ,అంబటి కృష్ణ, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెల్ల సురేష్ ,దళిత విభాగం అధ్యక్షులు తెంబూరు మధుసూదన రావు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కేవిఎల్ఎస్ ఈశ్వరి, శ్రీకాకుళం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు డి.గోవిందమల్లిబాబు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి నరసింహ మూర్తి, దుప్పట్ల మధుసూదన్ రావు, డాక్టర్ కవిటి గోపాలకృష్ణ,బస్వా షణ్ముఖరావు, చొక్కర గాంగేయ, కూరాకుల వెంకటరావు, ఆపోతుల వెంకట నాయుడు, తిర్రి శాంతారావు జి పి నాయుడు, రాంప్రసాద్, పి రమేష్ కుమార్, రెహమాన్ ఇద్ది పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్లు కలిసికట్టుగా ఉండాలి

- రెవరిండ్ పి.జాన్‌డేవిడ్

విశాలాంధ్ర-నరసన్నపేట : నియోజకవర్గంలో చర్చి పాస్టర్లందరూ కలిసికట్టుగా ఉండాలని కల్వరి బాప్టిస్ట్ చర్చి పాస్టర్, రెవరెండ్.పి.జాన్‌డేవిడ్ అన్నారు. గురువారం స్థానిక పెద్దపేట వీధిలో వున్న కల్వరి బాప్టిస్ట్ చర్చిలో నరసన్నపేట నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు రవెరెండ్ పి.జాన్‌డేవిడ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ డేవిడ్ మాట్లాడుతూ లోక రక్షకుడైన యేసుక్రీస్తు సందేశాలను ప్రేమ సమాధానంతో సమాజానికి అందచేయాలన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన పాస్టర్లకు పుష్పగుచ్ఛాన్ని అందచేసి, దుశ్శాలువతో సన్మానం చేసి, మెమోంటో అందచేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, పి.బాలరాజు, సాంబమూర్తి, హెచ్.ఏ.జాన్, ప్రేమానందం, మోషే, సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

'నీలకంఠ..' చేసింది చేసేసి పాత్రికేయులకు బ్లాక్‌మెయిలా..!

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ప్రస్తుతం జిల్లాలో నడుస్తున్న మద్యం మాఫియాలో ప్రధానంగా వినిపిస్తున్నది కోటబొమ్మాళికు చెందిన నీలకంఠు పేరు కోటబొమ్మాళి మొదలుకొని జిల్లాలో పలు మద్యం దుఖానాల్లో కల్తీ జరిగినట్లు అధికారులు గుర్తించటం ఆయా దుఖాణాలలో పనిచేస్తున్న సేల్స్ మేన్‌లపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేయటం ఇందులో ప్రధాన నిందుతుడిగా పేర్కొంటు పరారీలో ఉన్నట్లు అధికారులు చెబుతున్న సూపర్‌వైజర్ నీలకంఠు ఇప్పుడు తాజాగా పాత్రికేయులకు ఫోన్‌చేసి బెదిరింపులకు దిగాడు. బుధవారం రాత్రి స్థానికంగా ఓ పాత్రికేయుడుకు (విశాలాంధ్ర) ఫోన్‌చేసి నేను ఎక్కడ ఉన్నానో నీకు ఏమి తెలుసు... నాపై కేసు ఎవ్వరు వ్రాసారో నీకు తెలుసా.. ఎవ్వరో అనుకుంటే, ఎక్కడ నుంచో నా ఫోటో వస్తే దాని ఆధారంగా న్యూస్ రాస్తావా.. రేపు నేను తీసుకొనే చర్యలకు సిద్ధంగా ఉండు అంటూ బెదిరించాడు. గురువారం ఉదయం ఆ వాయిస్ మెసైజ్ జిల్లా ఎక్సైజ్ ప్రొజిషన్ ఎస్ఐ జి.అప్పారావుకు పంపి వివరణ కోరగా... నీలకంఠు అనే వ్యక్తి కాల్ డేటా ఏరోజుకు ఆరోజు పరిశీలించగా ఒకరోజు కంచిలో, మరోరోజు కాలహస్తిలో మరోరోజు తిరుపతిలో ఉన్నట్లు సూచిస్తుందని, ఎన్నాళ్లు తప్పించుకు తిరుగుతాడో, తప్పు చేసినవాడికి ఎప్పటికైనా శిక్ష తప్పదని ఆయన సూచించారు.

కొనసాగుతున్న పాలిటెక్నిక్ రీజనల్ స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఈనెల 27న ప్రారంభమైన రీజనల్ స్పోర్ట్స్ మీట్ కొనసాగుతోంది గురువారం వివిధ జట్ల మధ్య పోటీలో రసవత్తరంగా సాగాయి ఈ పోటీల్లో పూర్వపు జిల్లా పరిధిలోని పది పాలిటెక్నిక్ కళాశాల నుంచి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇవి శుక్రవారం తో ముగియనున్నాయి. రెండో రోజు ఫలితాలు: వివరాలు 400 మీటర్ల రిలే బాలికల విభాగంలో ఎం మౌనిక వి ఝాన్సీ ఎస్ రజిని పి లావణ్య (శ్రీ వెంకటేశ్వర కళాశాల) 200 మీటర్ల రన్నింగ్ బాలురు లో జై చంద్రయ్య బాలికల్లో సిహెచ్ హరిత (టివిఆర్ కళాశాల) విజేతలుగా నిలిచారు. హై జంప్ బాలుర విభాగంలో ఎం నాగరాజు బాలికల్లో ఝాన్సీ రాణి లాంగ్ జంప్లో బాలురు విభాగంలో జి చిన్నారావు ప్రభుత్వ పాలిటెక్నిక్ శ్రీకాకుళం బాలికల విభాగంలో ఎం మౌనిక విజయం సాధించారు (ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, శ్రీకాకుళం) బాలురు విభాగంలో వై.వినయ్ (వెంకటేశ్వర) విజేతలుగా నిలిచారు.

మధ్యాహ్నం భోజన పథకం భేష్

టెక్కలి ఉపవిద్యా శాఖాధికారి పగడాలమ్మ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మలి ఎంపీ మోడల్ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం భేష్ అని టెక్కలి ఉపవిద్యా శాఖాధికారి పగడాలమ్మ అన్నారు. గురువారం సంతబొమ్మాలి ఎంపీ మోడల్ పాఠశాలలో ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె స్వయంగా వంటలు రుచి చూసి విద్యార్థులకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులు హాజరు బాగుందని అలాగే ఉపాధ్యాయులు అధునాతన విద్యా బోధన చేస్తున్నారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ అర్జునుడు, ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు, ఉపాధ్యాయులు లకినాన వెంకటరమణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే సంతబొమ్మాళి లో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బరాటం కామరాజు ఉపాధ్యాయులకు తగిన సూచనలు సలహాలు చేశారు.

ఘనంగా శ్రీవరసిద్ధి వినాయక 12వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలో తిరుమల వీధిలో శ్రీ విజయలక్ష్మీ, శ్రీ జ్ఞానసరస్వతి సమేత శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయ 12వ వార్షికోత్సం, అలాగే ఆలయ ఆవరణలో వున్న శ్రీ వల్లీ దేవసేన సహిత సంకట మోచన కళ్యాణ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, భాస్కరభట్ల జగదీష్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేకువజాము నుండే భక్తులు ఆలయానికి వచ్చి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారికి సుడా కార్పొరేషన్ ఛైర్మన్, కోరాడ ఆశాలత, ఛైర్మన్ ప్రతినిధి, కె.సిహెచ్.బి.గుప్తా దంపతులు కోటి దూర్వార్చన, లక్ష్మీ, గణపతి, సుబ్రహ్మణ్య యాగం జరిపించారు. సాయంకాలం, శ్రీ విజయలక్ష్మీ, శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవార్లకు లక్ష కుంకుమార్చన చేశారు. అనంతరం పట్టణానికి చెందిన హరే శ్రీనివాస కోలాటం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సత్యవరాగ్రహార పురోహితులు, జోస్యుల కామేశ్వరశర్మ, భక్తులు, చిన్నికృష్ణ పాల్గొన్నారు.

ఛైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి: జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయకు గురువారం కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ వజ్జ మృత్యుంజయం, దుర్గాశి ధర్మారావు తదితరులు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె కార్యాలయం బల్లిపుట్టుగలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని భగవంతుడు ఆమెకు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

కాలుష్య నివారణకు ఎలక్ట్రికల్ బైక్‌లు ఎంతో దోహదం

విశాలాంధ్ర-సోంపేట : ప్రస్తుత కాలుష్య సమాజంలో కాలుష్య రహిత వాహనాలు ఉపయోగించడం ఎంతో శ్రేయస్కరమని సోంపేటకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏ.వి.రామకృష్ణ, కంచిలికి చెందిన సామాజిక సేవకుడు బుద్దెపు కామేష్‌రెడ్డి పేర్కొన్నారు. సోంపేట శివారున బిరుసువాడలో గురువారం ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నేటి పరిస్థితులకు ఎలక్ట్రికల్ బైక్‌లు ఎంతో శ్రేయస్కరమని అన్నారు. వీటి వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరికి అవగాహన కలిగేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దుఖాణ యజమాని మల్లా నాగేశ్వరరావు ముఖ్యఅతిథులను అభినందించారు.

ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: ప్రతి మారుమూల గ్రామానికి రహదారి సౌకర్యం కల్పిస్తామని, ప్రజలు గ్రామాలకు సులువుగా వెళ్లగలుగుతారని ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి ఉదయ్‌కుమార్‌లు అన్నారు. గురువారం గరుడభద్ర ప్రాథమిక పాఠశాల పక్క నుంచి పల్లిసారధి గ్రామం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహత్మగాంధీ ఉపాధి హామీ పథకం కింద గ్రావెల్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి గూడ ఈశ్వరరావు, పిట్ట జోగారావు, జి.సూరి, జి.భాస్కరరావు, కె.వాసులు పాల్గొన్నారు.

రక్తదానంతో ఆదుకుంటున్న సాహు కాళీ

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బొరివంక గ్రామానికి చెందిన సాహూ కాళీ తొమ్మిదవ సారి రక్తదానం చేసి వ్యాధిగ్రస్తులను ఆదుకుంటున్నాడు. ఈ మేరకు గురువారం ఇచ్ఛాపురం వసంతి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రాజు అనే వ్యక్తి కి ఎనీమియా వ్యాధితో బాధపడుతూ రక్తం కావాలని తెలుసుకొని కాళీ తొమ్మిదవ సారి రక్త దానం చేసి అందర్నీ ఆదర్శంగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో సోంపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు పోస్టు కార్డులతో నిరసన

- 17వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: వేతన పెంపు, గ్రాట్యూటీ, బకాయి సెంటర్ల అద్దెలు, టీఏ, డీఏలు, రిటైర్‌మెంట్ బెలిఫిట్స్ తదితర డిమాండ్‌ల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారం 17వ రోజు కొనసాగింది. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదురుగా కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీలు పోస్టుకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సంఘం నేత దుంపల సుదర్శన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నామని, తమ డిమాండ్లు న్యాయమైనవని, చాలా సార్లు విజ్ఞాపనలు ఇచ్చినా పరిష్కరించకపోవడంతో విసిగిపోయి సమ్మెలోకి దిగామని, ఇలాంటి పరిస్థితుల్లో సమస్యలపై చర్యలు జరిపి పరిష్కరించాల్సింది పోయి ప్రభుత్వం అధికారుల చేత బెదిరింపులకు పాల్పడడం సరికాదని అంగన్వాడీలు తెలిపారు.

టెలీకాం ఎంప్లాయిస్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలీకాం ఎంప్లాయిస్, బీఎస్ఎన్ఎల్ శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల సర్వసభ్య సమావేశం గురువారం స్థానిక కామ్రేడ్ ఎన్ఆర్ దాసరి క్రాంతిభవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశం టి.శ్రీనివాసరావు, జి. శ్రీనివాసరావుల అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా కె.అంజయ్య హాజరై మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్‌లో పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ గురించి, సంస్థలో 4జి సర్వీస్‌లు కల్పించడంలో ప్రభుత్వ ఉదాసీనత వైఖరి గూర్చి వివరించారు. ఆల్ ఇండియా ఉప ప్రధాన కార్యదర్శి శేషాద్రి హాజరయ్యారు. ఈ కార్యక్రమం శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి పి. నారన్నాయుడు, విజయనగరం జిల్లా కార్యదర్శి జి అప్పారావులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నిక నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులుగా హెచ్. వెంకన్నబాబు(జెఈ), ఏవోటిఎస్(జి) ని జిల్లా కార్యదర్శిగా , విజయనగరం జిల్లా అధ్యక్షులుగా రిటైర్డ్ (జె.ఇ) జి. భాస్కరరావు, జిల్లా కార్యదర్శిగా జి. అప్పారావు ను ఎన్నుకోవడం జరిగిందని పి.నారన్నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, ఏఐటీయుసీ ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు, హెచ్ . పాపన్న, డి. వెంకటేశ్వరరావు లు హాజరయ్యారు.

శ్రీశయనుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-సోంపేట : రాష్ట్రంలో అనేక జిల్లాల్లో అధిక జనాభా కలిగిన అణగారిన వర్గమైన శ్రీశయనుల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రత్యేక చర్యలు ద్వారా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినట్లు రాష్ట్ర శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ డి.పి.దేవ్, రాష్ట్ర శ్రీశయన సంఘ అధ్యక్షుడు లోడ అప్పారావు, శ్రీశయన కార్పోరేషన్ డైరెక్టర్లు తీర్మానించారు. ఈమేరకు విజయవాడలో జరిగిన కార్పోరేషన్ ప్రతినిధుల సమావేశంలో పలు అంశాలపై చర్చించినట్లు కార్పోరేషన్ డైరెక్టర్ దేవాడ మోహనరావు విశాలాంధ్రకు తెలిపారు. శ్రీశయన సమాజంలో ఇప్పటికీ గీత వృత్తిపై ఆధారపడి రాష్ట్రంలో వేలాది కుటుంబాలు బతుకులు సాగిస్తున్నాయని అన్నారు. విద్యాపరంగా ముందుకు వెళ్లే స్థోమత లేక అర్ధాంతరంగా చదువుల్లో ఆగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సమస్యలపై చర్చించి ప్రభుత్వానికి నివేదిక అందించి శ్రీశయనుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మోహనరావు విశాలాంధ్రకు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు, చైర్మన్, రాష్ట్ర సంఘ అధ్యక్షులను, బిసి సామాజికవర్గాల సమన్వయకర్తగా హాజరైన ప్రవీణ్‌కుమార్ దుశ్శాలువలు కప్పి సత్కరించారు.

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

గుర్ల దత్తాశ్రమ పీఠాదిపతి సాయి సుందర మహారాజ్

విశాలాంధ్ర-పలాస : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని గుర్ల దత్తాశ్రమ పీఠాదిపతి సాయి సుందర మహారాజ్ అన్నారు. గురువారం స్థానిక షిరిడిసాయిబాబా ధ్యానమందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెండి పీఠం, వెంకయ్యస్వామివారి మకర తోరణం, అవధూతల నిలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆధ్యాత్మికతతోనే శాంతి లభిస్తుందన్నారు. అవధూతల నిలయం భక్తులకు వరప్రసాదంగా విలుస్తుందని, దేశంలో ఉన్న సద్గురువుల చిత్రాలు ఒకేవేదిక పైన పెట్టడం పట్ల నిర్వాహకులకు అభినందించారు. సద్గురు నిలయంలో వారి చరిత్రలు తెలిపే పుస్తకాలతో పాటు ఆధ్యాత్మిక గ్రంథాయాన్ని నిర్వహించడాన్ని అభినందించారు. అనంతరం మందిరంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో మందిర కార్యదర్శి గిన్ని జయశంకర్రెడ్డి, పెంట కృష్ణానందస్వామి, పుట్టా లోకేశ్వరావు, మందిర మేనేజర్ ఎ. సాంబమూర్తితో పాటు భక్తులు పాల్గొన్నారు.

క్రీడల్లో దూసుకువెళ్లాలి : ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : విద్యార్థులు చదువులోనే కాక క్రీడల్లో దుసుకు వెళ్లేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తూ క్రీడలను ప్రోత్సహిస్తోందని స్థానిక మండల పరిషత్ అద్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీలను ఎంపీపీ తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక బలాన్ని కూడా అందిస్తాయన్నారు. ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడలకు ప్రతి రోజు ఇంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్రకుమార్, రాష్ట్ర కళింగకార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, స్తానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు, వైకాపా నాయకులు పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, సింగుపురం వినోద్, కోత చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఊరించి... ఉసూరమనిపించి...!

- హామీలు మరచిన అధికారం - రోడ్డెక్కిన ఉద్యోగులు కార్మికులు - సమయం లేదు మంత్రి వర్యా

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలని రాజకీయ పార్టీలు ఆరాటపడుతుంటాయి. అందులో భాగంగానే హామీలు గుర్తిస్తూ స్థానిక సమస్యలపై ఊదరగొట్టు ఉపన్యాసాలు అందిస్తారు. అందులో భాగంగానే 2019 ఎన్నికల ముందు ప్రతిపక్షంలో ఉన్న వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి హామీలు గుప్పించారు. నేనున్నాను, ఈ సమస్యలను నేను విన్నాను అంటూ బాధితులకు భరోసా అందించారు. ఈ హామీలతో సమస్యను ఎదుర్కొంటున్న ఉద్యోగులు కార్మికులు ఊరట చెందారు. అధికారం చేపట్టిన తర్వాత హామీలు మరిచారని ఉద్యోగ సంఘాలు కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీంతో అన్ని వ్యవస్థలు రోడెక్కయి. మంత్రుల ఉద్యోగ కార్మిక సంఘాల భేటీ లో కూడా చర్చలో ఉన్న ఎజెండాపై స్పష్టమైన హామీ లేకపోవడంతో ఇటువంటి పరిస్థితి దాపురించింది. సమస్యలపై ఆ మిస తోటే ఊహించని మెజారిటీ వైసిపికి అందించి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూసుకున్నారు. ప్రభుత్వ పాలనలో విసిగి చెందిన అన్ని వర్గాలకు చెందిన వారు జగన్మోహన్ రెడ్డి హామీలకు ఫిదా అయ్యారు. వారిని మోసం చేయడం అంటే రాజకీయ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని విశ్లేషకులు చెప్పిన మాటలు ప్రస్తుతం కళ్ళముందు కనిపిస్తున్నాయి. అధికారం చేపట్టిన తర్వాత పాలకులు హామీలు మరిచి వ్యవహరిస్తున్నారని ఉద్యోగులు కార్మికులు వాపోతున్నారు. తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అంటూ అంగన్వాడీ కార్యకర్తలు రోడ్ ఎక్కారు. తెలంగాణ కంటే అదనంగా జీతాలు పెంచుతానని పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ అంగన్వాడీలు నిరసనలు చేస్తున్నారు. సమ్మె నోటీసు అందించిన తర్వాత మూడుసార్లు మంత్రివర్గం సమావేశాలు విఫలం కావడంతో ప్రత్యామ్నాయ పోరాటాలకు కార్యాచరణ రూపొందించార. మంత్రివర్గంలోని కొందరు మంత్రులు పోరాటాలకు సమయం కావాలని హామీల అమలు చేయడానికి సమయం పడుతోందని అంగన్వాడీ ప్రతినిధులతో వివరించినప్పటికీ చర్చలు విఫలమయ్యాయి. అలాగే మున్సిపల్ కార్మికులు సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆ హామీల నెరవేర్చాలని మూడు రోజులుగా సమ్మెబాట చేపట్టారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత కూడా నేనున్నాను నేను విన్నాను అని ముఖ్యమంత్రి మాటలకు బద్ధులై నాలుగున్నర ఏళ్లుగా ఎదురు చూశారు. ఏ ఒక్క హామీ నెరవేరకపోవడంతో వీరు కూడా నిరసన బాట పట్టారు. దీంతో పట్టణాల్లో ఎక్కడికి అక్కడ చెత్త పేరుకు పోతుంది. అలాగే న్యాయవాదులు భూ హక్కు చట్టం 27/2023 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పది రోజులుగా విధులకు బహిష్కరించి నిరసన తెలిపారు. బుధవారం నుంచి వీరు కూడా సమ్మెబాట పట్టారు. ప్రజల భూములు స్థిరాస్తి హక్కులను న్యాయ వ్యవస్థ పరిధి నుండి తొలగించి అధికార పార్టీ రాజకీయ దళారీలకు కబ్జాదారులకు అప్పగించడమే ఈ చట్టం లక్ష్యమని న్యాయవాదులు వాపోతూ రాష్ట్రవ్యాప్త నిరసనలు చేస్తున్నారు. అలాగే కేజీబీవీ ఉద్యోగులు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ నిరసనలు చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక అయిన వాలంటీర్లు కూడా నిరసన వ్యక్తం చేయటం కొసమెరుపు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే దానికి వాలంటీర్లు దుమ్మా కొట్టడంపై అధికారుల్లో కూడా ఒక్కసారి అవ్వకయ్యారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో కార్మికులు ఉద్యోగులు రోడ్డు ఎక్కడ ఉంటాయి పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాలకులు వీరి సమస్యలను సానుకూలంగా స్పందించి రోజువారి కార్యకలాపాలను లబ్ధిదారులకు అందే విధంగా పాలకుల చర్యలు చేపట్టాల్సి ఉంది.

రెవెన్యూ అధికారులు గ్రామ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-జలుమూరు : మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగం గ్రామంలో రెవెన్యూ యంత్రాంగం రీ సర్వే జరుగుతున్న సందర్భంగా స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవో కి, యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడు గారి రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. గ్రామంలో రెవిన్యూ పరంగా వివాదాస్పద సమస్యల ఉన్నాయని, కాబట్టి రీ సర్వే జరుగుతున్న సమయంలోనే పొలాలు, స్థలాలు గ్రామ కంఠం ఎంత మేరకున్నాయి? దేవాదాయ శాఖ ఆస్తులు, ఆర్ ఎం బి, ఇరిగేషన్ ఆస్తులు, ఆక్రమిత స్థలాలు ఏఏ శాఖకు ఎంత మేరకు ఉన్నాయో ప్రత్యేకంగా విడదీసి శ్వేత పత్రం విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవిధంగా జరిగితే ప్రజలకు అవగాహన ఏర్పడి అవినీతికి చోట్ లేకుండా ఉంటుందని, నాయుడు గారి రాజశేఖర్ తెలిపారు.

శ్రీ మహావిష్ణువుకి ధనుర్మాస పూజలు

విశాలాంధ్ర-జలుమూరు: మండలంని శ్రీముఖ లింగేశ్వరాలయంలో క్షేత్రపాలకునిగా ఉన్న విష్ణుమూర్తికి అర్చకులు ధనుర్మాస పూజలు నిర్వహించారు. ధనుర్మాసం ప్రారంభం నుంచి భోగి పండగ వరకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం విష్ణుమూర్తికి, గోదాదేవికి ప్రత్యేక పూజలు చేసి పొంగలి ప్రసాదం నివేదన పెడుతున్నట్లు తెలిపారు. ఈ పూజల్లో పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం టెక్కలి డివిజన్ పంచాయతీ అధికారి ఐవి రమణ కార్యదర్శులతో సమీక్షించారు, గ్రామపంచాయతీలో జరుపుతున్న ఇంటి పన్నులు కాషలేస్ ట్రాన్సాక్షన్స్, స్వామిత్వ పై పురోగతి, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి విక్షిత్ భారత్, తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు ఇచ్చారు, సంతబొమ్మాలి గ్రామపంచాయతీ ఖస్పు నౌపడ గ్రామపంచాయతీ తదితర మేజర్ పంచాయతీలు ఇంటి పన్ను వసూల్లో లక్ష్యాలకు చేరువ కావాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ ప్రేమలీల, విస్తరణ అధికారి గోపాలరావు, మండల కార్యదర్శుల సంఘము అధ్యక్షులు దుంపల శ్రీనివాసరావు, కార్యదర్శులు, ఢిల్లీశ్వరరావు, రాజు విజయ కుమార్, మల్లేశ్వరరావు, వాసవి పాల్గొన్నారు.

ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : సోంపేట వ్యవసాయ సంచాలకులు జగన్ మోహన్ రావు గురువారం మండలంలో పర్యటించారు. మండలంలో తులసిగాం, ఈదుపురం, బెల్లుపడ, లొద్దపుట్టి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలు, నూర్పు చేస్తున్న పొలాలను సందర్శించారు, ధాన్యం కోనుగోలు కేంద్రాల పనితీరు గూర్చి రైతులను వాకబు చేసారు. బెల్లుపడలో నూర్పు చేస్తున్న రైతుల పొలంలోకి వెళ్లి, తేమశాతం, జి.పి.ఎస్ నావిగేషన్ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

మండలంలోని ప్రతి రైతు ధాన్యాన్ని ప్రభుత్వము కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు, ఇచ్ఛాపురంలో ఒక మిల్లు, కంచిలిలో పలు మిల్లులు రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానం చేసినట్టు తెలిపారు. సాధారణ రకం క్వింటాల్ రూ॥2183/-లు, గ్రేడ్ - ఏ రకం రూ॥ 2203/-లకు ప్రభుత్వము రైతులకు చెల్లిస్తుంది తెలిపారు.

సమ్మె ఉధృతానికి సిద్ధం



విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ప్రతినిత్యం ప్రజల కోసం ఆరోగ్యాలు లెక్క చేయకుండా పనిచేస్తున్న తమ కష్టాన్ని గుర్తించాల్సిన ప్రభుత్వం తమ సమస్యలపై దృష్టి పెట్టకపోవడం దారుణమని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సి.ఐ.టి.యు జిల్లా నాయకులు రమేష్ పట్నాయిక్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య ఉద్యోగులు చేపట్టిన సమ్మె నేటితో నాల్గవ రోజుకు చేరుకుంది. అధికారులు, ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం చేయడం ఖాయమని ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు అన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని స్థానిక సురంగి రాజా మైదానంలో నిర్వహించడం జరుగుతుందని, వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొంటున్నారని మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ అన్నారు. గురువారం మైదానంలో కబడ్డి క్రీడా పోటీలను స్వయంగా పర్యవేక్షించిన ఆయన క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, గ్రామీణ క్రీడా ప్రతిభను వెలుగులోకి తేవడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. ఆయనతో పాటు శానిటరీ పర్యవేక్షకుడు ఉపేంద్ర పొరిడా తదితరులు పోటీలను సందర్శించారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : పట్టణంలో గురువారం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మాసుపత్రి చక్రవర్తి ఆధ్వర్యంలో పార్టీ జెండాను పాత బస్టాండ్ వద్ద ఎగురవేసారు. దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన ఎనలేని సేవలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని, భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులను పూర్తి స్థాయిలో సమాయత్తం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు అలిమ్ ఖాన్, ఈరోతు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టుకార్డులతో వినతులు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : గత పదిహేడు రోజులుగా సమస్యల పరిష్కారం కోరుతు సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు గురువారం తమ సమస్యలను పరిష్కరించాలంటూ పోస్టు కార్డులతో వినతి పత్రాలను పంపారు. అంగన్వాడీ వర్కర్లకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎన్నికలప్పుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి హామీలు గుప్పించి ముఖ్యమంత్రి అయ్యాక తమ సమస్యలు పట్టించుకోకపోవడం దారుణమని ఈ సందర్భంగా వారు అన్నారు. పాత బస్టాండ్ వద్ద శిబిరానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాసుపత్రి చక్రవర్తి, అలీఖాన్ తదితరులు చేరుకుని అంగన్వాడీ కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేసారు.

వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌ను జిల్లా ఎస్పీ తనిఖీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐపిఎస్ గురువారం వన్ టౌన్ పోలీసు స్టేషను సందర్శించారు. పోలీసు స్టేషన్ ప్రాంగణం, ప్రాపర్టీ రూం, స్టేషన్ రికార్డులు, సిడి ఫైల్స్ తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా దర్యాప్తులో ఉన్న కేసుల సంఖ్యను గణనీయంగా తగ్గించినందుకు గాను అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు. స్టేషను సిబ్బందికి దత్తత ఇచ్చిన వార్డుల్లో సమస్యలు సృష్టించే వారిని గుర్తించాలని, బైండోవర్ కేసులు పెట్టాలని, ఎన్ఫోర్స్మెంట్ కేసులు, ఎక్సైజ్ కేసులను పెంచాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. అనంతరం, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతకు స్టడీ మెటీరియల్ అందించారు. అదే విధంగా వృద్ధులు, పేదలకు దుప్పట్లు, పండ్లు, రేషన్ వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు, సిసిఎస్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ సిబ్బంది సమస్యలు తీర్చాలి

మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు

విశాలాంధ్ర-సీతానగరం : అంగన్వాడి కేంద్రాల సిబ్బంది సమస్యల పరిష్కారం కోరుతు గత 17రోజులుగా చేస్తున్న సమ్మెను విరమింపజేసి అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది కోర్కెలు తీర్చాలని మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు కోరారు. గురువారం ఆయన సీతానగరం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మెను సందర్శించి, వారికి సంఘీభావం తెలిపారు. అరకొర వేతనాలతో ఎలా అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది ఎలా బతకాలని ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వంలో వారికి వేతనాలు పెంచిన సంగతి గుర్తుచేశారు. తక్షణమే ప్రభుత్వం వారి డిమాండ్లను సత్వరం పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు గవర వెంకటరమణ, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు గంట జ్యోతి, మండల నాయకులు మరడ సత్యవతి, పి.యశోద వంగపండు లక్ష్మి, కే. శైలజ మరిశర్ల సునీత తదితర అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

విఆర్ఎలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలుచేయాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విఆర్ఎలకు పే స్కేల్ జీతాలు, డిఎ బకాయిల చెల్లింపు తో పాటు విఅర్ఎల్లు డ్యూటీలు మినహా యింపు వంటి సమస్యలు పరిష్కరించాలని సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె సురేష్, ఎపి గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బి.సూర్యనారాయణ ,జిల్లా అధ్యక్షుడు గురుమూర్తి డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట విఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి వారు మాట్లాడుతూ వీఆర్ఏలకు సంబంధం లేని పనులు వారితోచేయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తుందన్నారు. అదే విధంగ కేవలం 10,500 రూపాయలతో పెరుగుతున్న నిత్యావసర వస్తువులు పెట్రోలు డీజిలు గ్యాస్ వంటివాటి ధరలు పెరుగుతంతో విఆర్ఏలు బతకలేక పస్తులతో ఇబ్బందులు పడుతున్నారు. పోరాడి సాధించుకున్న డిఎను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒకేసారి వేలాది రూపాయలు తిరిగి రికవరీ చేసినటువంటి నిరంకుశ చర్యల్ని ఖండిస్తున్నామన్నారు. వీఆర్ఏ శ్రమకు తగిన వేతనం చెల్లించడం లేదు,పైగా నామినీలనుపర్మినెంట్ చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. పోరుగునున్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఎలకు పేన్ స్కేల్ అమలు చేస్తుంటే మన రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తూ వీఆర్ఎలకు ద్రోహం చేస్తుందన్నారు., ఇటువంటి ద్రోహం చేసే పద్ధతులను వెంటనే విడనాడి వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. రాష్ట్రంలోని 24 వేలమంది వీఆర్ఏలకు తెలంగాణలో అమలవుతున్న విధంగా పే స్కేల్ అమలు చేయాలని, 2018 జూన్ నుండి రికవరీ చేసిన డిఏ వాటా నిధుల చెల్లింపు, బి.ఎల్.ఓ డ్యూటీల నుండి వీఆర్ లను మినహాయించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. విఆర్ఎలకు వేతనం 26,000 ఇవ్వాలని,తెలంగాణ తరహాలో విఆర్ఏ లకు పేస్కేలు అమలు చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న విఆర్ఏలను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన డి.ఏ.ను వేతనంతో కలిపి ఇవ్వాలి. రికవరీ చేసిన డి.ఏ ను విఆర్ఏ అకౌంట్ కు జమచేయాలని,అర్హులైన విఆర్ఏ ల కు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చనిపోయిన విఆర్ఏ లకు బకాయి గ్రాడ్యూటీ చెల్లించాలని,రీసర్వే లో పాల్గొన్న విఆర్ఏ లకు టి.ఎ & డి.ఎ లు ప్రభుత్వమే చెల్లించాలని, బి.ఎల్.ఓ. డ్యూటీల నుంచి విఆర్ఏలను మినహాయించాలని డిమాండ్ చేశారు. ధర్నా లో సంఘం కార్యదర్శి జి.వెంకన్న, వి ఆర్ ఏ లు పాల్గొన్నారు.

గ్రామ సేవలకు అంకితమవుతున్న సచివాలయ సిబ్బంది

రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ
సచివాలయం, ఆర్‌బికె, వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర-చీపురుపల్లి : గ్రామాలలో సచివాలయాల పరిధిలో సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ, ఎవరికి ఏ అవసరం ఉన్నా హాజరవుతూ, ప్రజల సేవలకు అంకితమవుతున్నారని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. చీపురుపల్లి మండలం రామలింగాపురం గ్రామంలో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాలను ఆయన గురువారం ప్రారంభించారు. జలజీవన్ మిషన్ క్రింద ఏర్పాటు చేసిన ఇంటింటికీ కొళాయిలను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ నాలుగున్నర ఏళ్లలో కోటగండ్రేడు, కలవచర్ల గ్రామాల్లో 550 మందికి పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. జనవరి 1 నుంచి పింఛన్ మొత్తాన్ని రూ.3వేలకు పెంచి అందజేస్తామన్నారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, దాని ప్రకారం వైఎస్ఆర్ ఆసరా ఇప్పటికే మూడు విడతలుగా చెల్లించారని, వచ్చేనెల 23న నాలుగో విడత చెల్లిస్తారని చెప్పారు. వైఎస్ఆర్ చేయూత 45 ఏళ్లు దాటిన రూ.18,750 అందజేస్తూ ఆదాయ నిలిచారని అన్నారు. తాను మూడు సార్లు శాసన సభ్యునిగా పనిచేసినా, ఇంత ఎక్కువలో సంక్షేమ పథకాలను ఎన్నడూ అమలు చేయడం జరగలేదని అన్నారు. గ్రామాల్లో అందరి ఆరోగ్యం కోసం సురక్ష శిబిరాలను నిర్వహించి, ఆరోగ్య పరీక్షలు జరపడం జరిగిందని, ఇంటివద్దకే వైద్యులు పరీక్షలు నిర్వహించడం గొప్పవిషయమని పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించి, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన చేయడం జరుగుతుందని చెప్పారు. 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లను అందజేసి విద్యాబోధన చేస్తున్నామన్నారు. జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, గ్రామ సచివాలయ పరిధిలో సుమారు రూ.16 కోట్లను సంక్షేమ పథకాల క్రింద అందించామన్నారు. ధాన్యం కొనుగోలు చేసి, వారంలోపలే చెల్లింపులు చేయడం జరుగుతుందని చెప్పారు. త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు ఇంటింటికీ కొళాయిలు వేస్తున్నామని తెలిపారు. గ్రామంలో వందమందికి ఇళ్ల పట్టాలను అందించామని, ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చడం ఈ ప్రభుత్వ గొప్పదనమని అన్నారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, ప్రజలకు చేరువగా సేవలను అందించేందుకు సచివాలయ వ్యవస్థ దోహదపడిందని చెప్పారు. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచడం జరిగిందని, ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా గ్రామంలోనే వైద్య సేవలను పొందే అవకాశాన్ని కల్పించడం జరిగిందని చెప్పారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అర్హులందరికీ పథకాలను అందిస్తున్నామని అన్నారు. ఎన్నికల హామీల్లో దాదాపు 99 శాతం అమలు చేశామని చెప్పారు.ఈ కార్యక్రమాల్లో ఎంపిపి ఇప్పిలి వెంకట నరసమ్మ, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, జెడ్‌పిటిసి వలిరెడ్డి శిరీష, డిఆర్‌డిఏ, జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి తారకరామారావు, తాశీల్దార్ ఎం సురేష్ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు పాల్గొన్నారు.

పలు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి బొత్స

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఈరోజు చీపురుపల్లి మండలం రామలింగాపురం గ్రామంలో సుమారు మూడు కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11కెవి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ,

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను), పార్లమెంట్ సభ్యులు బెల్లన చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అనంతరం గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్

నూతన భవనాలు, డిసిసిబి వారి సహకారంతో నిర్మించిన ఎపిఎంసి గొడౌన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్, డిసిసిబి చైర్మన్ వేచలపు చిన రామునాయుడు, జెడ్పీ సీఈవో రాజ్ కుమార్, ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పిటిసి వలిరెడ్డి శిరీష, మండల నాయకులు ఇప్పిలి అనంత్, వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, వైస్ ఎంపీపీలు, మండలంలో గల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో అన్ని వర్గాలవారికీ ఇబ్బందులే..

విశాలాంధ్ర-వంగర : రాష్ట్రంలో ఆటలు ఆడే వారికంటే సమస్యలు,బాధలు, ఇబ్బందులు పడేవారు అంతటా ఉన్నారని రాజాం నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షురాలు గంట పద్మ అన్నారు.వారి బాధల తీర్చమని అడిగే వారే ఎక్కువని,అలాంటి వారి బాధలు తీర్చ లేని జగన్ మోహన్ రెడ్డి ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. గురువారం నాడు ఆమె స్థానిక విలేఖర్లతో మాట్లాడారు.రాష్ట్రం వైసీపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ,రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆమె విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకనిర్ణయాలతో సమ్మెలు ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు ఇక్కట్లుతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులుఇబ్బందులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలతో నిరంకుశ నిర్ణయాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో" ఇంతవరకు ఆడుకున్నది చాలు" ఇంకేమి ఆడతారని ఆమె అన్నారు. రాష్ట్రంలోప్రజలు ఈ ప్రభుత్వమోసాన్ని, దొంగాటలు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఆ బ్రహ్మస్త్రంతో కొట్టే దెబ్బకు వైసీపీ ఇంటికి, తెలుగుదేశం అధికారంలోకి రావటం ఖాయమన్నారు. గెలుపును ఈవైసీపీ, ఎవ్వరూ అడ్డుకోలేరని ఆమె అన్నారు. ఆ ఆటలో "తెలుగుదేశం జనసేనను గెలిపించి ముఖ్యమంత్రి అనే బహుమతిని రాష్ట్ర భవిష్యత్ భరోసా నారా చంద్రబాబునాయుడు కి అందించడానికి సిద్దంగా ఉన్నారని ఆమె అన్నారు. "అంగన్వాడీలకు ఈ జగన్ రెడ్డి అధికారం లోకి రాకముందు ఇచ్చిన హామీలు నెరవేర్చమని చేస్తున్న సమ్మె కు, ప్రభుత్వం సరైన రీతిలో స్పందించక పోవడంతో "మనో వేదనతో మృతి చెందిన పార్టీ శ్రీరాములు నెల్లూరు జిల్లా అంగన్వాడీ కార్యకర్త వనమ్మ మృతి చెందటం చాలా బాధాకరం" అని ధ్వజస్పందించక పోవడంతో "మనో వేదనతో మృతి చెందిన పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అంగన్వాడీ కార్యకర్త వనమ్మ మృతి చెందటం చాలా బాధాకరం" అని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం స్పందించి ఆటు అంగన్వాడీలు, మున్సిపల్, ఆశా, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ తదితర సమ్మె బాటపట్టిన ఉద్యోగుల డిమాండ్స్, అలాగే సమ్మె బాట పట్టని ప్రతి ఒక్క ఉద్యోగుల డిమాండ్స్ నెరవేర్చే వారందరికి అండగా నిలవాలని ప్రభుత్వం ను ఆమె డిమాండ్ చేశారు. ఆర్థిక ఇబ్బందులతో, భారీగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ప్రతి నెల రేట రకాలు కరెంట్ బిల్లులు భారీ పెంపు, ప్రతి ఏటా 15% ఆస్తి పన్ను పెంపు, ప్రతి నెల చెత్త పై పన్ను, పెట్రోల్, %డ% డీజిల్ ధరలు దేశంలోనే అత్యధిక ధరలు టాక్స్ తగ్గించకుండా మన రాష్ట్రం లో వైసీపీ ప్రభుత్వం వసూలు చేయడం ఇన్ని బాదుడులతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులే కాకుండా మద్యపాన నిషేధం చేస్తా అని చెప్పి మాట తప్పి చెత్త మద్యం అధిక ధరలకు అమ్ముతూ అనారోగ్యాల పాలుచేస్తూ అన్ని వర్గాల ప్రజలను అక్రమంగా వేధిస్తుండటం వల్ల ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని ఇంకో పక్క అధికారం కోసం ఆచరణ సాధ్యంకాని హామీలు ఇచ్చి ఆటు సి పీయస్ రద్దు చేయక సరియైన ఫిట్మెంట్ ఇవ్వక, డీ ఏ భకాయిలు చెల్లించక ప్రభుత్వఉద్యోగులను మోసం చేశారని, యువత కు లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తానని ప్రతీ సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండరు విడుదల చేస్తానని చెప్పి వారి ఆశలను అడియాసలు చేసి నమ్మకద్రోహం చేశారని ఆమె మండిపడ్డారు. వైసీపీ జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చమని సమస్యలు పరిష్కారం కోసం రోడ్డెక్కి అంగన్వాడీలు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, ఆశావర్కర్స్, సమగ్ర శిక్ష ఉద్యోగులు, సమ్మె బాట పట్టినా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పట్టించుకోకుండా తుతూ మంత్ర చర్చలు జరిపి వారిని బెదిరించి భయపెడుతూ తోటి ఉద్యోగులు అయి?తుతూ మంత్ర చర్చలు జరిపి వారిని బెదిరించి భయపెడుతూ తోటి ఉద్యోగులు అయిన సచివాలయ సిబ్బందికి జెడ్లర్స్ ఇచ్చి అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగుల గొట్టించి వారి మధ్య గొడవలు సృష్టించి విభజించి పాలిస్తోందని ధ్వజమెత్తారు.

నాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రణస్థలం : సాక్షి విలేకరి దామోదర రావు ఆత్మహత్య బాధకరమని, కానీ ఆ ఆత్మహత్యను ఆధారంగా చేసుకొని నాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని గురువారం విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ తెలిపారు. దామోదర వైయస్సార్‌పీ క్రియాశీల సభ్యుడని, నా గెలుపునకు అహర్నిశలు కష్టపడే వ్యక్తి అని, అలాంటి వ్యక్తి మరణం పార్టీకి తీరని లోటని, అలాంటి వ్యక్తి మరణంతో నాకు ముడిపెట్టి బురద జల్లే ప్రయత్నం చేయడం అన్యాయమన్నారు. మృతికి సంబంధించిన కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.